www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 16 డిసెంబర్ 2022

5

తూర్పుగోదావరి



మంచు విరిసే వేళలో..

కడియం : మంచు దుప్పటితో జిల్లా ముసుగేసింది. ఏజెన్సీ ప్రాంతంలో మాదిరిగా మంచు కురుస్తూనే ఉంది. నర్సరీ ప్రకృతి అందాలు ఈ మంచులో అద్భుతంగా కనిపించాయి. జాతీయ రహదారిపై దూసుకుపోయే వాహనాలు ఈ పొగ మంచు వల్ల పది కిలోమీటర్ల వేగానికి పరిమితం కావలసివచ్చింది.


కడియం నర్సరీ మంచు

మీటర్ రీడర్ల భవిష్యత్తు ప్రశ్నార్థకం

- స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు
- ప్రిపెయిడ్ పేరుతో ముందుగా చెల్లింపులు
- ఆందోళనలో విద్యుత్ వినియోగదారులు



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా విద్యుత్ రంగంలో మీటర్ రీడర్ల ఉపాధి కోల్పోనున్నారా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. విద్యుత్ కనెక్షన్ మంజూరులో స్మార్ట్ విధానాన్ని వీలైనంత త్వరగా అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వ సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. ఇకపై విద్యుత్ వినియోగించాలంటే ముందుగా డబ్బు చెల్లించాలి. సెల్‌ఫోన్‌కు రీఛార్జ్‌లా విద్యుత్‌కు ఇక నుంచి ఛార్జ్ చేయించుకోవాల్సిందే. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి స్మార్ట్‌మీటర్లు దశల వారీగా ఏర్పాటు చేయనున్నారు. నూతన విధానంతో వినియోగదారుల్లోనూ ఆందోళన వ్యక్తం అవుతుంది. అయితే ఇంధన శాఖ ప్రణాళిక సిద్ధం చేసుకుంది. వివిధ కంపెనీలతో అగ్రిమెంట్ కూడా కుదుర్చుకుంది. ఈ విధానంలో ఇళ్లలో ప్రస్తుతం ఉన్న విద్యుత్ మీటర్ల స్థానంలో స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు చేస్తారు. సెల్‌ఫోన్‌లో సిమ్ కార్డుమాదిరిగా దీనికి కూడా ఒక కార్డు ఇస్తారు. దానికి ముందుగానే డబ్బులు చెల్లించి ఛార్జ్ చేసుకుంటేనే విద్యుత్ వినియోగించుకునే అవకాశం ఉంటుంది. వ్యవసాయేతర విద్యుత్ కనెక్షన్లు అన్నింటికీ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసే విధంగా ఎపిఇఆర్‌సి ప్రతిపాదనలు పంపించారు.

సామాన్యులకు అవస్థలే..

స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తే సామాన్యులకు అవస్థలు తప్పవు. కార్డులో ఛార్జి చేసుకున్న మొత్తం వినియోగిస్తే విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. అదే సమయంలో ప్రస్తుత ఉమ్మడి జిల్లాలో 14 లక్షల సర్వీసులకు కనెక్షన్లు ఉన్నాయి. వాటిన్నింటికీ రెండు దశల్లో స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించారు. దీంతో మీటరు రీడింగ్ తీసే రీడర్లు 200 మంది ఉపాధి ప్రశ్నార్థకంగా మారనుంది. వచ్చే ఏడాది నుంచి మీటరు రీడర్ల అవసరం ఉండదు. ఇప్పటివరకు నిర్దేశిత సమయంలో బిల్లులు జారీ చేసి అటు ప్రభుత్వానికి ఇటు వినియోగదారులకు వారధిగా పని చేశారు. విద్యుత్ శాఖ లక్ష్యాలు అనుగుణంగా సకాలంలో బిల్లులు అందజేస్తున్నారు. అటువంటి విశేష సేవలు అందించిన వారికి ఇచ్చే కమిషన్ కూడా విద్యుత్ శాఖ ఆదా పేరుతో రంగం సిద్ధం చేసింది. ప్రభుత్వ శాఖల్లో రూ.కోట్ల బకాయిలు నిలిచిపోయాయి. ఆ బిల్లుల వసూలు కోసం ప్రతి సంవత్సరం ఆర్థిక సంఘం నిధుల నుంచి చెల్లింపులు జరుగుతున్నాయి. గ్రామాల అభివృద్ధికి కేటాయించిన నిధులు విద్యుత్ బిల్లులకు బదిలీ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నూతన విధానం, ప్రభుత్వ శాఖల సంగతి ఎలా ఉన్నా విద్యుత్ వినియోగదారులందరికీ శరాఘాతంలా మారనుందని స్పష్టమవుతోంది.

మీటర్ భారం వినియోగదారులపైనే..

స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ద్వారా సామాన్యుల నుంచి ముందుగానే డబ్బు వసూలు చేయనున్నారు. అధికారుల అంచనాల ప్రకారం మీటరు ఖరీదు సుమారు రూ.7500 ఉంటుంది. ఆ మొత్తాన్ని విద్యుత్ శాఖ భరిస్తుందని చెప్పినా చివరకు వినియోగదారులపైనే భారం వేసేందుకు కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే వినియోగదారుల రెండు నెలల అడ్వాన్స్ డిపాజిట్ల రూపంలో విద్యుత్ శాఖ వద్ద ఉంచుకున్నారు. తిరిగి కనీసం నెలకు సరిపడా ముందుగా చెల్లించి ఛార్జి చేసుకోవాల్సి ఉంటుంది. అంటే వినియోగదారులకు ఏమాత్రం ఉపయోగంలేని స్మార్ట్‌మీటర్లు విద్యుత్ శాఖకు ఆదాయాన్ని తీసుకురానున్నాయి. వినియోగదారులకు స్మార్ట్ మీటర్లతో అనేక ఉపయోగాలు ఉన్నట్టు విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న విధానంతో బిల్లులు ఎక్కువ చెల్లించడం, మీటర్లు జంప్ అవడం తదితర కారణాల వల్ల అధిక మొత్తంలో బిల్లులు వస్తున్నాయి. అదే స్మార్టు మీటర్ అయితే అలాంటి పరిస్థితి ఉండదు. విద్యుత్‌ను ఆదా కూడా చేయవచ్చు అని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

బాలోత్సవాలతో బాలల్లో సృజనాత్మకత

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

బాలల్లో సజనాత్మకతను వెలికి తీసేందుకు బాలోత్సవాలు దోహదం చేస్తాయని ఎంఎల్‌సి షేక్ షాబ్జీ అన్నారు. గోదావరి తీరాన గోదావరి బాలోత్సవాలు నిర్వహించాలన్న లక్ష్యంతో గురువారం నగరంలోని ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాలలో కన్వీనర్ పి.తులసి అధ్యక్షతన నిర్వహించిన గోదావరి బాలోత్సవ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్య వ్యాపార వస్తువుగా మారిపోవడంతో విద్యార్థులు బట్టీ చదువులకే పరిమితం అయిపోతున్నారని అన్నారు. విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ బిడ్డలు విద్యారంగంలో ఉన్నతంగా రాణించాలని, మంచి ర్యాంకులు సాధించాలనే ఆశతో ఖర్చుకు వెనకాడక చదివిస్తున్నారని చెప్పారు. ఆ చదువు కేవలం వారి వరకే పరిమితం అవుతుందని సమాజ హితానికి ఎంత మాత్రం ప్రయోజనం చేకూరడం లేదని చెప్పారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు బాలోత్సవాలు దోహదం చేస్తాయన్నారు. బాలోత్సవాల నిర్వాహకులు పిన్నమనేని మురళీకృష్ణ, ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు, సీనియర్ పాత్రికేయులు కృష్ణ కుమార్, ఆలపాటి నాగేశ్వరరావు ఎస్‌ఎస్‌ఆర్ జగన్నాథరావు, జివిఎల్ నరసింహారావు, కడియం ఎంఇఒ లజపతిరాయ్, చిలుకూరి శ్రీనివాసరావు, బలుసు సత్యనారాయణ గోదావరి బాలోత్సవాల నిర్వహణకు సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ సమావేశంలో వివిధ దువ్వూరు కామేశ్వర శర్మ, సుబ్బారావు, కృష్ణారావు, ఆచంట రాంబాబు, సూర్య ప్రకాశరావు, రాజేష్ ఖన్నా, గంగాధర రావు, షరీఫ్, అనితా, విజయగౌరి, రవిబాబు, టి.మురళి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి సాబ్జి

1.72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో అంచనా వేసిన వరి సేకరణ 3.23 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, ఇప్పటివరకు 32,105 మంది రైతుల నుంచి 1,72,916.480 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్టు జెసి ఎన్.తేజ్ భరత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని 17 శాతం తేమ వరకు ఆరబెట్టుకోవాలని, వారి ధాన్యాన్ని విక్రయించడానికి తేదీ, సమయం షెడ్యూల్ చెయ్యడం ద్వారా ఆర్‌బికె సిబ్బంది అవసరమైన గన్నీలు, రవాణా అవసరాన్ని ముందుగానే అంచనా వేస్తారన్నారు. రైతులకు గోనెసంచుల ఛార్జీలు రూ.3.39, హమాలీ ఛార్జీలు రూ.25, క్వింటాకు ఏర్పాటు చేసుకుంటే మద్దతు ధరతో పాటు రైతు ఖాతాలో జమ చేస్తారన్నారు. ఇప్పటి వరకురూ.109.11 కోట్లు జమ చేసినట్లు తెలిపారు.

ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లతో క్లయిమ్స్ పరిష్కారం, వెరిఫికేషన్, ఫామ్ 6 బి, డూప్లికేట్ ఓటర్ల తొలగింపు, రాండమ్ తనిఖీ తదితర అంశాలపై గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో అత్యంత పారదర్శకంగా ఓటరు జాబితా సిద్ధం చేయడంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. జిల్లాలో 18-19, 17-18 సంవత్సరాల మధ్య ఉన్న ఉన్నవారిని ఓటరుగా నమోదు చేసుకునే ప్రక్రియలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నట్టు తెలిపారు. 18-19 మధ్య ఉన్న వారు 5547 మందిలో 3727 మందికి ఓటు హక్కు కల్పించామని, మిగిలినవి పరిశీలనలో ఉన్నాయన్నారు. 17-18 మధ్య ఉన్న వారు 1577 మంది ఉన్నట్టు తెలిపారు. జిల్లాలో వికలాంగులైన 20,964 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారని, కొత్తగా సుమారు 240 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 15,50,883 మంది ఓటర్లలో 10,76,172 మంది ఎపిక్ కార్డులు, ఆధార్ కార్డుతో అనుసంధానం చేసినట్లు తెలిపారు. జిల్లాలో 4469 మంది ఫామ్ -6కు దరఖాస్తు చేసుకోగా 3664 పరిష్కారం చేశామన్నారు. మొత్తం 78,942 ఓటర్ల కు సంబంధించి లాజికల్ ఎర్రర్ గుర్తించామన్నారు.

పలుచోట్ల టిడిపి 'ఇదేమి ఖర్మ రాష్ట్రానికి'

ప్రజాశక్తి-గోపాలపురం, పెరవలి

గోపాలపురం మండలంలో టిడిపి నాయకులు గ్రూపు విభేదాలతో గురువారం ఒకే రోజు వేరువేరు గ్రామాల్లో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. పార్టీ గోపాలపురం ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో మండలంలోని వెల్లచింతలగూడెంలో, గోపాలపురంలో మాజీ ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు గ్రూపు నాయకులు కార్యక్రమం నిర్వహించారు. పెరవలి మండలం కానూరులో గురువారం మధ్యాహ్నం ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం టిడిపి నిడదవోలు నియోజకవర్గం ఇన్‌ఛార్జి బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్‌టిఆర్ శత జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుండి పెరవలి సెంటర్లో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహం సమీపంలో అన్నదానం ఏర్పాటు చేసినట్టు పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు రవి వర్మ, వాకలపూడి వీర్రాజు, ముళ్లపూడి రాజేంద్రప్రసాద్, శిరిగినీడి శేషగిరిరావు, బొడ్డు రామాంజనేయులు, కొమ్మిశెట్టి రామకృష్ణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వేమగిరి గ్రామాభివృద్ధికి చందన హామీ

ప్రజాశక్తి-కడియం

రాజమహేంద్రవరం నగరంలో విలీనమైన వేమగిరి గ్రామాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. వైసిపి నాయకులు, మాజీ సర్పంచ్ డాక్టర్ వెలుగుబంటి వెంకటాచలం ఆధ్వర్యంలో వేమగిరితోట, గట్టు, జక్కంపూడినగర్ ప్రాంతాలకు చెందిన నాయకులు చందనను కలిసి పలు సమస్యలను విన్నవించారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన కో-ఆర్డినేటర్ వేమగిరిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. జగనన్న లే-అవుట్ పనులు త్వరగా పూర్తి చేయించి, 850 కుటుంబాలకు స్థలాలు ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గుబ్బల నాగార్జున, కట్టా జమిందార్, విప్పర్తి ఫణికుమార్, బైరవరపు నాగేశ్వరరావు, యడ్ల రాజా రమేష్ ఉన్నారు.


నాగేశ్వర్‌ను కలిసిన నాయకులు

రెండు కుటుంబాలకు మానవత సాయం

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఆపదలో ఉన్న ఎవరైనా ఆర్థిక సహాయం కోసం మానవత సేవా సంస్థను ఆశ్రయించవచ్చని మండల మానవత శాఖ అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని వేగేశ్వరపురానికి చెందిన నిరుపేద దంపతులు కావూరి కృష్ణయ్య చిట్టెమ్మ దంపతులకు రూ.మూడు వేలు, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహమ్మద్ అబ్దుల్లాకు రూ.మూడు వేల ఆర్థిక సహాయాన్ని మానవత శాఖ గురువారం అందజేసింది. ఈ సందర్భంగా శాఖ పూర్వపు అధ్యక్షులు అప్పన చంద్రధర గుప్త మాట్లాడుతూ విద్యా ఆరోగ్యాలకు మానవత శాఖ అధిక మొత్తంలో ఖర్చు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఇసి నెంబర్ సనపల రాజశేఖర్ సభ్యులు మెంటే వెంకటేశ్వరరావు కంభం శివ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న మానవత సభ్యులు

త్రోబాల్ పోటీలకు మంజూష

గోకవరం : గుమ్మళ్లదొడ్డి జెడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన కోల మోహన్ మంజూష త్రోబాల్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు పాఠశాల హెచ్‌ఎం ఉషారాణి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినంద సభలో పి.చిన్ని విద్యార్థిని అభినందించారు.

ఖోఖో పోటీల్లో నందినికి తృతీయం

గోపాలపురం : రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో చిట్యాల హైస్కూల్ విద్యార్థిని కామన నందిని తృతీయ స్థానం సాధించినట్టు ఎంఇఒ జి.శ్రీనివాసరావు అన్నారు. గురువారం హెచ్‌ఎం కె.నారాయణ రావు మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆత్మకూరులో రాష్ట్ర స్థాయి పోటీల్లో నందిని తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. 14న జంగారెడ్డిగూడెం బాలికల హైస్కూల్లో నిర్వహించిన స్కూల్ గేమ్స్‌లో చిట్యాల విద్యార్థుల విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు.

అభివద్ధి పనులు ప్రారంభం

రాజమహేంద్రవరం : రూరల్‌లోని రాజవోలులో పలు అభివృద్ధి పనులను వైసిపి రూరల్ కో ఆర్డనేటర్ చందన నాగేశ్వర్ గురువారం ప్రారంభించారు. కాశీ విశ్వనాథ్, సంపత్ కుమార్, నక్కా శ్యాంబాబు, పెయ్యల రాజేష్, ఎస్.రామలక్ష్మి, ఎం.వీర్రాజు, బూసి కృష్ణ, సిహెచ్.శ్రీనివాస్, కె.కన్నబాబు, ఎస్.రమణ, డి.హరి, బి.నరేశ్, ఫణి కుమార్ పాల్గొన్నారు.

పలువురికి ఎంఎల్‌ఎ రాజా పరామర్శ

సీతానగరం : కోరుకొండ మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబాలను ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా గురువారం పరామర్శించారు. కోరుకొండ గ్రామానికి చెందిన పాస్టర్ మోజెస్ బాబు మాతృమూర్తి లిల్లీ సుభాషిణి, సర్పంచ్, ప్రఖ్యాత పిల్లల వైద్య నిపుణులు పెద్దింటి సీతారామ భార్గవ్‌రావు, నరసాపురంలో మారిశెట్టి నాయుడు తండ్రి రామారావు, వెస్ట్ గానుగూడెంకు చెందిన వనుములయ్య ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను ఎంఎల్‌ఎ రాజా పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పాలనా అంశాలపై కలెక్టర్‌తో సిఎస్ సమీక్ష

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

సచివాలయాల ద్వారా అందచేసే పౌర సేవలు శాతం పెరగాలి, స్పందన వినతులు సకాలంలో పరిష్కరించాలని, హౌసింగ్ లే-అవుట్లలో నిర్మాణాలు మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం అమరావతి నుంచి వివిధ శాఖల అధికారులు కోన శశిధర్, సిద్ధార్థ జైన్, సంబంధిత కమిషనర్లు, కార్యదర్శులతో కలసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జెసిలతో జవహర్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలత, జెసి ఎన్.తేజ్ భరత్, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జవహర్ రెడ్డి మాట్లాడుతూ రక్తహీనత, పౌష్టికాహర లోపం ఉన్న మహిళలు, గర్భిణులు, పిల్లలను గుర్తించడం కోసం క్షేత్ర స్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలన్నారు. వచ్చే గురువారం నాటికి గణాంకాలతో కూడి సమగ్ర నివేదికను అందచేయాలని ఆదేశించారు. స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని 24, 48, 72 గంటల్లోగా పరిష్కరించి వాటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను స్టేజ్‌ల వారీగా కన్వర్షన్‌లో పురోగతి ఉండేలా వేగవంతం చేయాలన్నారు. హౌసింగ్ లే-అవుట్లలో అన్ని మౌలిక వసతులు, విద్యుత్, ఇంటింటికీ తాగునీరు వసతి కల్పించి నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. జగనన్న శాశ్వత భూ హక్కు రీ సర్వే వేగవంతం చేయాలని సిద్ధార్థ జైన్ తెలిపారు. ముఖ్యమంత్రి సలహాదారు సమీర్ శర్మ సూచించిన మేరకు ఆరోగ్య పరంగా సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధన దిశగా వాలంటీర్లు, ఆశా వర్కర్లు, ఎఎన్‌ఎంలు ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్దేశిత ఎనిమిది సూచికలు, నాలుగు పారా మీటర్ల వారీగా గర్భిణులు, పిల్లల్లో రక్త హీనత, పోషకాహార లోపం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. స్కూల్స్‌లో గణాంకాల మేరకు విద్యార్థుల నమోదు, బడి బయట పిల్లలు సంఖ్య సమీక్షించుకొని బడి మానేసిన పిల్లలను బడిలో చేర్పించే దిశగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాలపై వచ్చేవారం సమీక్ష ఉంటుందని లక్ష్యాలు సూచికలపై దృష్టి పెట్టి పురోగతి సాధించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ జి.నరసింహులు, ఎడి లక్ష్మణరావు, సిపిఒ ప్రకాశరావు, డిపిఒ జగదాంబ, హౌసింగ్ అధికారి తారాచంద్ పాల్గొన్నారు.



విసిలో పాల్గొన్న కలెక్టర్, జెసి

250 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కడియం

జేగురుపాడులోని మెగా ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలను వైసిపి రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్, గ్రామ సర్పంచ్ స్టాలిన్ గురువారం ప్రారంభించారు. మాగ్నా మదర్, చైల్డ్ హాస్పిటల్ డాక్టర్స్ డాక్టర్ చందన పర్వత వర్ధిని, డాక్టర్ కొండేటి వెంకట దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో 250 మందికి వైద్య పరీక్షలు చేశారు. వారికి ఉచితంగా పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా చందన చేయూత ట్రస్ట్ ఛైర్మన్, వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహించి ప్రజలకు తమ అమూల్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని, త్వరలోనే రూరల్ నియోజకవర్గంలోని మిగిలిన గ్రామాల్లో ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల సుధాకర్, నాగిరెడ్డి వీర శివాజీ, ఊటుకూరి శైలజ, మాజీ సర్పంచ్ వెలుగుబంటి వెంకటాచలం, మండలి వ్యవసాయ ఛైర్మన్ ఈలి గోపాలం, మండల బూత్ కన్వీనర్ తాడాల చక్రవర్తి, కొత్తపల్లి శివాజీ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, శాప్ డైరక్టర్ భిమిరెడ్డి నాగేంద్ర పాల్గొన్నారు.


మందులు, పండ్లు పంపిణీ చేస్తున్న నాగేశ్వర్

కార్టూ'నిజం'



పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని పలుచోట్ల ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన 70వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కె.మాధవీలత, జెసి ఎన్.తేజ్ భరత్, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్, డిఆర్‌ఒ జి.నరసింహులు, జిల్లా అధికారులు పి.జగదాంబ, పి.లక్ష్మణ రావు, కె.ప్రకాశరావు, కెఎన్.జ్యోతి, పిఎస్.రమేష్, వి.శాంతమణి, పి.వీణాదేవి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రుడా కార్యాలయంలో శ్రీరాములు చిత్రపటానికి ఛైర్‌పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి, వైస్-ఛైర్మన్ కె.దినేష్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. **చాగల్లు** శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి గద్దె శ్రీనివాస్ శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించరు. కె.సుమన్ కుమార్, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, రమేష్ గుప్తా పాల్గొన్నారు. **గోకవరం** మండల కేంద్రంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సేవా సంఘ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. **కడియంలో** వీరవరం నెంబర్ వన్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఇఒ వి.లజపతిరాయ్, పాఠశాల హెచ్‌ఎం సి.హెచ్.వి.సుజాత, వీరవరం ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్‌ఎం కె.జయలక్ష్మి, కవి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చిలుకూరి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని, పొట్టి శ్రీరాములు గురించి పిల్లలకు వివరించారు. అనంతరం శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు సాకా అనిత, మురళీకృష్ణ, శివరామకృష్ణ, భాస్కరరావు ఎస్.టి.యు. నాయకులు ఎన్.లలిత, వి.వరలక్ష్మి పాల్గొన్నారు. **తాళ్లపూడి** రాగోలపల్లి ఎంపిపి పాఠశాల హెచ్‌ఎం దున్నా దుర్గారావు శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా కుమారి, వరలక్ష్మి పాల్గొన్నారు. శ్రీ విజేత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో కరస్పాండెంట్ మోపిదేవి విజయలక్ష్మి అధ్యక్షతన హెచ్‌ఎం డాక్టర్ జొన్నకూటి ప్రమోద్ కుమార్ ఘనంగా నివాళలర్పించారు. **బిక్కవోలు** కొంకుదురు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కొవ్వూరి అమ్మిరెడ్డి శ్రీరాములు చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. వెంకటరామారెడ్డి, శ్రీకష్ణసాయి, ఈశ్వరరెడ్డి, వలీషా, అప్పారావు, శిరీష పాల్గొన్నారు.


గోకవరంలో నివాళి అర్పిస్తున్న ప్రతినిధులు

పాత్రికేయుడు రమేష్‌కు పరామర్శ

ధవళేశ్వరం : ధవళేశ్వరంలో పాత్రికేయుడు అంగర రమేష్‌ను ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా గురువారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. రమేష్ తండ్రి వెంకటేశ్వరరావు ఇటీవల మరణించారు. దీంతో ఎంఎల్‌ఎ రాజా ఆయన మృతికి సంతాపం తెలిపారు. వారి కుటుంసభ్యులను పరామర్శించారు. ఎంఎల్‌ఎ వెంట వైసిపి నాయకులు, జక్కంపూడి అభిమానులు ఉన్నారు.

ఘనంగా వికలాంగుల దినోత్సవం

ధవళేశ్వరం : ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ధవళేశ్వరం భవిత సెంటర్‌లో విద్యా కమిటీ ఛైర్మన్ ముత్యాల సత్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎంపిటిసి సాధనాల శివ, తలారి ప్రసాద్ మాట్లాడారు. అనంతరం వారు కేక్ కట్ చేసి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి శ్రీరంగం బాలరాజు, డాక్టర్ చొల్లంగి సత్యగిరి, హమీద్ బాషా, ముత్యాల రవి, వికలాంగుల హక్కుల వేదిక జాతీయ కార్యదర్శి ముత్యాల పోసి కుమార్, ఐఆర్‌ఐ టీచర్ నాయుడు, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఎపిఎన్‌జిఒ ఉపాధ్యక్షునిగా రాజబాబు

ధవళేశ్వరం : ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా పాలిక రాజబాబు మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ధవళేశ్వరంలో అసోసియేషన్ సభ్యులు రాజబాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాస్ రావు, కార్యదర్శి ఎస్.జైకుమార్, కోశాధికారి కెఎన్.గౌరీశంకర్, సహాధ్యక్షుడు బి.లక్ష్మణుడు, ఉపాధ్యాయులు పిఎస్.శేషు కుమార్, ఎస్.సత్తిరాజు, సయ్యద్ బాజీ, సహ కారదర్శులు ఎం.సతీష్ కుమార్, శ్రీనివాసరాజు, ఆదిత్య, సోమేశ్వర్, వాసుదేవి తదితరులు పాల్గొన్నారు.


పావురాలు ఎగురవేసి క్రీడలను ప్రారంభిస్తున్న డాక్టర్లు, వైద్యాధికారులు

ఇంటర్ కాలేజ్ గేట్ క్రికెట్ మెన్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలోగురువారం డాక్టర్ వైయస్సార్ యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ గేట్ క్రికెట్ మెన్ టోర్నమెంట్ పీజీ అండ్ డెంటల్ అండ్ మోడరన్ మెడికల్ కళాశాల క్రీడా పోటీలను పోటీలను అడిషనల్ డిఎంఇ డాక్టర్ సత్య వరప్రసాద్ ప్రారంభించారు. తొలిత బెలూన్లు, పావురాలను ఎగరవేసి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. రంగరాయ పీడీ కె.స్పర్జన్ రాజు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ఆర్ యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ గేట్ క్రికెట్ ఉమెన్ క్రీడా పోటీలకు 16 జట్లు వివిధ మెడికల్ కళాశాలల నుండి హాజరయ్యారని తెలిపారు. నాకౌట్ పద్ధతిలో జరిగే పోటీలు రంగరాయ కళాశాల, ఐడియల్ కళాశాల క్రీడా మైదానాల్లో మూడు రోజులపాటు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి ఇ.త్రిమూర్తి, కళాశాల ప్రిన్సిపల్ నరసింహం, జిజిహెచ్ సూపరింటెండెంట్ డి.హేమలత దేవి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ దేవి మాధవి, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.


బోధవ్యాధిగ్రస్తులకు జాగ్రత్తలు చెబుతున్న హెల్త్ ఇన్స్పెక్టర్ వీరబాబు

దోమల నిర్మూలనతోనే బోదవ్యాధి నివారణ

ప్రజాశక్తి - పెద్దాపురం

నివాస ప్రాంతాలలో దోమల నిర్మూలన ద్వారానే బోదవ్యాధిని నివారించగలుగుతాము బోధ వ్యాధి నివారణ కేంద్రం హెల్త్ ఇన్స్పెక్టర్ కె.వీరబాబు అన్నారు. స్థానిక పాత ఎండిఒ కార్యాలయం ఆవరణలోని బోధ నివారణ కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంటుందో,నీటి నిల్వలు ఎక్కువగా ఉంటాయో ఆ ప్రాంతంలో బోధ వ్యాధి విస్తరించే అవకాశముందన్నారు. ప్రతినెల మొదటి వారంలో మూడు రోజులపాటు నివాస ప్రాంతాలకు వెళ్లి కనీసం 343 రక్త నమూనాలు సేకరిస్తున్నామన్నారు. ఈ నెలలో స్థానిక భాస్కర్ కాలనీలో 360 మంది రక్త నమూనాలు సేకరించామన్నారు. ప్రతి గురువారం బోధవ్యాధి బాధితులకు క్రమం తప్పకుండా ఈ కేంద్రం ద్వారా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. పట్టణ పరిధిలో భాస్కర కాలనీ, కొత్తపేట, పాత పెద్దాపురం, పద్మనాభ కాలనీ ప్రాంతాలలో బోదవ్యాధి కేసులు ఎక్కువగా ఉన్నాయన్నారు.


బ్రాంచ్ ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న చైతన్య గోదావరి బ్యాంక్ చైర్మన్ కామేశ్వరరావు

గ్రామీణ చైతన్య బ్యాంక్ ప్రారంభం

ప్రజాశక్తి - పెదపూడి

పెదపూడిలో గ్రామీణ చైతన్య బ్యాంక్ 237వ బ్రాంచ్ను ఆ బ్యాంక్ చైర్మన్ టి.కామేశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ కామేశ్వరరావు మాట్లాడుతూ పూర్వపు గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో సుమారు రూ.15,000 కోట్లు పైబడి వ్యాపారం చేస్తున్నారన్నారు. ఈ బ్యాంక్ ప్రభుత్వ రంగ బ్యాంక్ అని, తమ బ్యాంక్ నుంచి ప్రధాన మంత్రి. జనధన్ ఖాతాలు, ఇన్స్యూరెన్స్, పెన్షన్ పథకాలు పొందవచ్చన్నారు. ఇతర బ్యాంక్ల కంటే డిపాజిట్లుపై ఎక్కువ వడ్డీ ఇస్తారన్నారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఎల్డిఎం ప్రసాద్, రీజనల్ మేనేజర్ శ్రీనివాస్, స్థానిక బ్యాంక్ మేనేజర్ వేణుప్రసాద్. సిబ్బంది ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రధాన ఆలయాల్లో విజిలెన్స్ కమిటీలు

- రత్నగిరి ఆలయ ఉద్యోగులతో దేవదాయ శాఖ మంత్రి సమీక్ష

ప్రజాశక్తి - అన్నవరం

ప్రధాన దేవాలయాల్లో విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామనిరాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. తన అధికార పర్యటనలో భాగంగా గురువారం రాత్రి రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నవరం వచ్చారు. మంత్రితో పాటు మంత్రి దాడిశెట్టి రాజా విచ్చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఇఒ. మూర్తి, చైర్మన్ ఐ.వి రోహిత్ మంత్రులకు ఆలయ లాంఛనాలు నిర్వహించారు. అనంతరం మంత్రులు సత్యదేవుణ్ణి దర్శించుకున్నారు. పర్యటనలో భాగంగా మంత్రి కొట్టు సత్య నారాయణ ఇఒ కార్యాలయంలో దేవస్థానం అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సమీక్షలో ఇటీవల దేవస్థానంలో జరుగుతున్న కార్యకలాపాలో అవినీతి అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని వివిధ పత్రికలు, వార్తా చానెల్స్, సోషల్ మీడియాలో వస్తున్న కథనాలను కూడా మంత్రి కొట్టు సత్య నారాయణ ఆయా విభాగాల అధికారులను నుండి సమాధానాలు రాబట్టడంతో సంబంధిత అధికారులపై గుబులు పుట్టినట్లు సమాచారం. ఏది ఏమైనా మంత్రి రాకతో అన్నవరం కొండపైన గురువారం ఉదయం నుండి ఉద్యోగుల్లో టెన్షన్ వాతావరణం నెలకొని ఉంది. సమావేశంలో మంత్రి వివిధ కీలక విభాగాల ఫైళ్లను పరిశీలించి, వాటిలో ఉన్న లోపాలను ఆయా విభాగాల అధికారులను అడిగినట్లు తెలిసింది. సమీక్ష అనంతరం మంత్రి కొట్టు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 150 దేవాలయాల్లో రూములు, వివిధ సేవా టికెట్లను ఆన్లైన్ విధానం ద్వారా ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనివలన ఆలయాల ఆదాయం పెరుగుతుందని తెలిపారు.


కొండపైన ఆలయ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

ఉత్సాహంగా క్రికెట్ టోర్నమెంట్

- క్రికెట్ జోనల్ 2 విజేత కాకినాడ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఏపీ సీఎం ప్రైజ్ మనీ క్రికెట్ జోన్ 2 జిల్లా స్థాయి టోర్నమెంట్ సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలు గురు వారం కాకినాడ డిఎస్ఎ మైదానంలో ఉత్సాహంగా జరిగాయి. సెమీఫైనల్లో కాకినాడ జట్టు, పశ్చిమ గోదావరి జట్టుతో ఆడి గెలిచింది. అనంతరం కోనసీమ జిల్లా జట్టు, కొవ్వూరు నియోజకవర్గం తలపడగా కొవ్వూరు జట్టు విజేతగా నిలిచి ఫైనల్ కు చేరింది. కాకినాడ అర్బన్ జట్టు, కొవ్వూరు నియోజకవర్గం జట్టు మధ్య జరిగిన ఫైనల్ పోరులో మొదటగా కాకినాడ జట్టు నిర్ణీత ఓవర్లలో 103 పరుగులు చేసింది.104 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన కొవ్వూరు జట్టు 79 పరుగులకే కుప్పకూలింది. దీంతో కాకినాడ అర్బన్ జట్టు విజేతగా, కొవ్వూరు జట్టు రన్నర్ గా నిలిచాయి. ముఖ్య అతిథిగా హాజరైన కుడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి విజేతలకు మెడల్స్తో పాటు కప్పును అందజేశారు. ఆ జట్లు, ఈ నెల 20, 21 మూలపాడు క్రికెట్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొంటాయన్నారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సత్యనారాయణ, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు రంగారావు, డీఎస్ఎ కోచ్ రుద్ర, సురేష్, సత్య గోపాల్, నాగేంద్ర కుమార్, దీపక్ ఆకాష్, వెంకట తేజ, గోపి తదితరులు పాల్గొన్నారు.


విజేత జట్టుకు కప్ అందజేస్తున్న కుడా చైర్పర్సన్ చంద్రకళ దీప్తి

సిఎం కప్ కబడ్డీ పోటీలకు ముమ్మిడివరం జట్టు

ప్రజాశక్తి - తాళ్లరేవు

సి.ఎం. కప్ రాష్ట్ర కబడ్డీ పోటీలకు ముమ్మిడివరం జట్టు ఎంపికైనట్లు జట్టు మేనేజర్, పి.డి. మాచరరావు తెలిపారు. ఈ నెల 6వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ముమ్మిడివరం జట్టు ప్రథమ స్థానం సాధించగా, ఈ నెల 12న విజయవాడలో జోనల్ స్థాయిలో కృష్ణ, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి నూతన 7 జిల్లాల జట్లు పోటీ పడగా ద్వితీయ స్థానం సాధించిరి రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 20న విజయవాడలో ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా జరగనున్న రాష్ట్ర పోటీలో ఈ క్రీడాకారులు పాల్గొం టారని తెలిపారు. రాష్ట్ర సీఎం.కప్కు ఎంపికైన ముమ్మిడివరం నియోజకవర్గ కబడ్డీ జట్టును ఎంఎల్ఎ సతీష్ కుమార్ తాళ్లరేవులో గురువారం సాయంత్రం అభినం దించారు. క్రీడాకారులకు అవసరమైన స్పోర్ట్స్ కిట్ అందించనున్నట్లు ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో ఎం.పి.పి. రాయుడు సునీత, వైస్ ఎంపీపీ ధూళిపూడి నాగేంద్ర ప్రసాద్, పటవల సర్పంచ్ పి.కామేశ్వరరావు, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, కొపనాతి నాగరాజు, ఎంపిటిసి తణుకు వరలక్ష్మి, సత్యనారాయణ, చంద్రశేఖర్, కొప్పిశెట్టి వెంకట్, సూరంపూడి శ్రీనివాస్ ఉపాధ్యాయుడు రామకష్ణ పాల్గొన్నారు.


కబడ్డీ జట్టును అభినందిస్తున్న ఎంఎల్ఎ సతీష్ కుమార్

సమష్టి కృషితోనే క్లీన్ పెద్దాపురం


ప్రజాశక్తి - పెద్దాపురం

సమష్టి కృషితోనే క్లీన్ పెద్దాపురం సాధ్యమని, దీనికి అధికారులు సిబ్బంది వాలంటీర్లు ప్రజలు కృషి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మిలు అన్నారు. క్లీన్ పెద్దాపురం కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర అధ్యక్షతన శానిటరీ సిబ్బంది, మెప్మా ఆర్పిలు, వాలంటీర్లు, పారిశుధ్య కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వ హించారు. చెత్త సేకరణ, తడి-పొడి చెత్తలను వేరు చేయడం, 3 రకాల డస్ట్ బిన్ల వినియోగం, హెూమ్ కంపోస్టింగ్, యూజర్ ఛార్జీలపై అవగాహన కల్పిం చారు. సదస్సులో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై ఎడిసి తనిఖీలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

స్థానిక11వ డివిజన్ పరిధిలోని డెయిరీ ఫారం సెంటర్, రాజీవ్ గృహకల్ప ప్రాంతాల్లో పారిశుధ్య పనులను నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగ నరసింహారావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఇంటింటికీ చెత్త సేకరణ నుంచి తడి, పొడి చెత్తను వేరు చేసే విధానం సక్రమంగా అమలు కావడం లేదని అసంతప్తి వ్యక్తం చేశారు. చెత్తను కూడా పారిశుధ్య కార్మికులకు ఇవ్వకుండా డ్రెయినేజీల్లో వేయడంపై ఆ ప్రాంతానికి చెందిన శానిటరీ ఇన్స్పెక్టర్కు గతంలో షోకాజ్ నోటీసు ఇచ్చామనీ, శానిటరీ కార్యదర్శిని సస్పెండ్ చేశామని ఏడీసీ చెప్పారు. అయినప్పటికీ వీరిలో మార్పు కనిపించడం లేదని, ఇదే పరిస్థితి కొనసాగితే వీరి నిర్లక్ష్యాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆయన వెంట శాని టరీ ఇన్స్పెక్టర్ సుదర్శన్, సచివాలయ కార్యదర్శులు ఉన్నారు..


స్పోర్ట్స్ మీట్ ప్రారంభ సభలో మాట్లాడుతున్న రాజా సూరిబాబు రాజు

పట్టణ స్థాయి స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం లూథరన్ హైస్కూల్లో పట్టణ పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహిస్తున్న పట్టణ స్థాయి స్పోర్ట్స్ మీట్ను గురువారం మున్సిపల్ చైర్పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, ప్రముఖ పారిశ్రామికవేత్త మట్టే సత్య ప్రసాద్లు ప్రారంభించారు. హెచ్ఎం ఎన్ ఫిలిప్రాజు మాట్లాడుతూ స్పోర్ట్స్ మీట్లో కబడ్డీ, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, కోకో, టెన్ని కాయిట్, రన్నింగ్ తదితర పోటీలు రెండు రోజులపాటు జరుగుతాయన్నారు. ఈ నెల 16న జరిగే ముగింపు సభలో విజేతలకు బహుమలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ జినళిని, పిడి ఆశీర్వాదం, ప్రభాకర్ సింగ్, కెనడీ కుమారి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.


కార్మికుని కుటుంబానికి సహాయం అందజేస్తున్న యూనియన్ నాయకులు

కాంట్రాక్ట్ కార్మికుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఇటీవల మృతి చెందిన ప్రత్తిపాడు మండలం రాచపల్లి పంచాయతీ కాంటాక్ట్ జిఎల్ఆర్ ఆపరేటర్ బూర వెంకట రమణ ఏపీ గ్రామ పంచాయతీ వర్కర్స్ తరపున రూ.10 వేలు, 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు దాసరి సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం బోరా వెంకటరమణ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఉండ్రాసపు అరుణ్ కుమార్, చింతపల్లి శ్రీనివాస్, కాకర సత్తిబాబు పితాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

పందులను నిర్మూలించాలని రైతుల ఆందోళన

ప్రజాశక్తి - ఏలేశ్వరం

పందులు కోతులు వల్ల తాము ఆరుగాలం శ్రమించి పండించిన పంటను నష్టపోవాల్సి వస్తోందని కౌలు రైతులు స్థానిక నగర పంచాయతీ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కోసిరెడ్డి గణేష్ మాట్లాడుతూ గతంలో అనేక మార్లు ఫిర్యాదు చేసిన అధికారులు తూతూ మంత్రంగా పందులు నిర్మూలన చేపట్టి వదిలేశారన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంటను పందులు, కోతులు పాడు చేస్తుంటే రైతులు నిస్సహాయ స్థితిలో చూస్తూ ఉండిపోయే దుస్థితి ఏర్పడిందన్నారు. అనంతరం కమిషనర్ కె.శ్రీనివాస్కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో రైతులు అలమండ నాగేంద్ర, పులగం సత్తిరెడ్డి, నడిమింటి ప్రసాద్ కోట్ల భాస్కరరావు, శిడగం పకీర్ మీసాల అప్పారావు, నోమ్ము సూరిబాబు, సతివాడ వీర్రాజు, పాండ్రంకి వీరబాబు, నంద బాబ్జి పాల్గొన్నారు.

వృద్ధులకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం శ్రీ శారదా రామకష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో శారదా మాత 170వ జయంతి వేడకల సందర్భంగా వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమితి అధ్యక్ష కార్యదర్శులు తోటకూర గంగాధర్, వింజమూరి విశ్వనాథ్, సమితి సభ్యులు నువ్వుల వెంక ట్రాజు, బాబ్జి, సూర్యచంద్రరావు, టి.రాంబాబు, శ్రీనివాస్, సమితి సభ్యులు పాల్గొన్నారు.

విద్యపై ఆసక్తి పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి -అమలాపురం

వినికిడి లోపానికి అవసరమైన చికిత్స పొందిన ఆదిమూలపు జానకిరామ్ విద్య పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని, బాలునికి తల్లిదం డ్రులు ప్రోత్సాహాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. పి.గన్నవరం మండలం ఉడుముడి కి చెందిన ఆదిమూలపు సీతారామయ్య, పాండురంగ దంపతుల 12 ఏళ్ల వయస్సు గల కుమారుడు ఆదిమూ లపు జానకిరామ్ వినికిడి లోపం ఉంది. ఈ లోపాన్ని సరిదిద్దేందుకు ఇన్ ప్లాంటేషన్ చికిత్స, పరికరం ఏర్పాటు ఆరోగ్యశ్రీ పరిధిలోనికి రానందున సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.2.60 లక్షలు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రత్యేక చొరవతో మంజూరు చేయించారు. ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ రాధాకష్ణ సమన్వ యంతో ఇటీవల ఈ చికిత్సలు విజయవాడలోని మణిపాల్ హాస్పిటల్ లో చేయించారు. అనంతరం జానకిరామ్ తల్లిదండ్రులతో గురువారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు కలెక్టర్ను కలిసి వైద్య సహాయం అందించినందుకుకతజ్ఞతలు తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడు తూ జానకిరామ్కు విద్య వైద్య పరంగా భవిష్యత్తులో ఏ విధమైన సహకారం కావలసిన తనను సంప్రదిస్తే ప్రభుత్వపరంగా సహాయం అందిస్తామని కుమారుడు తల్లిదండ్రులకు భరోసానిచ్చా రు. కార్యక్రమంలో జిల్లా జెసి, జిల్లా సమాచార పౌర సంబంధాలు అధికారి కె. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పొగమంచుతో ప్రయాణికుల అవస్థలు

ప్రజాశక్తి -మండపేట

మండపేట పట్ట ణ, గ్రామీణ ప్రాంతాలను మంచు దుప్పటి కమ్మేసింది. గురువారం తెల్లవారు జాము న పొగ మంచు అధికంగా కురవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఉదయం 8 గంటలైనా సూర్యుడు కాన రాకపోవడం, ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక పోవడం తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఉదయం వేళల్లో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో వచ్చేవారు ఉన్ని దుస్తులు ధరిస్తున్నారు.

నేడు పలుచోట్ల విద్యుత్కు అంతరాయం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

నేడు పలుచోట్ల విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీతానగరం టౌన్ ఫీడర్, రఘుదేవపురం ఫీడర్ మెయింటెనన్స్ వర్క్ వల్ల శుక్రవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని పేర్కొన్నారు,. రఘుదేవపురం, రాపాక, చినకొండేపుడి, సీతానగరం, రాజుపాలెం, నాగరత్నంకాలనీ, లంక అగ్రికల్చర్ సర్వీస్లకు, మల్లికార్జుననగర్, భాస్కర్ నగర్, సుబ్రహ్మణ్యం నగర్, సువిశేషపురం, సిటిఆర్ఐ రోడ్డు, సెంట్రల్ జైల్ క్వార్టర్స్, ఎఫ్సిఐ గొడౌన్స్, ఆర్టిఒ ఆఫీస్ రోడ్డు, సైక్లోన్ కాలనీ పుంత, ఎస్బిఐ కాలనీ, సుబ్బారావు పేటలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని చెప్పారు. కోరుకొండ మండలంలోని పలు పలు గ్రామాల్లోనూ సరఫరా నిలిపివేస్తామన్నారు.

ఘనంగా విద్యుత్ పొదుపు వారోత్సవాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు విద్యుత్ పొదుపు-ప్రాముఖ్యత అంశంపై చిత్రలేఖన పోటీలు, విద్యుత్ పొదుపుపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను విద్యుత్ శాఖ ఎస్ఇ టివిఎస్ఎన్.మూర్తి పర్యవేక్షించారు. ఈ చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉత్సావాల ముగింపు రోజు 20వ తేదీన బహుమతులు అందజేస్తామని టివిఎస్ఎన్.మూర్తి తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

సిఎం జగన్ రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాల అందిస్తున్నారనిని రాజమహేంద్రవరం రూరల్ కోఆర్డనేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. గురువారం 4వ రోజు నిర్వహించిన గడప..గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పాతపేట, మస్జిద్ వీధి, రామాలయం వీధులు ప్రాంతంలో తిరుగుతూ సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులతో చందన నాగేశ్వర్ కలిసి మూడున్నర ఏళ్లలో వైసిపి ప్రభుత్వం అందిన సంక్షేమ పథకాలు వివరాలను చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించారు. అనంతరం బుక్ లెట్లును అందజేశారు. సిఎం జగన్ మూడున్నర ఏళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. అందుకు గ్రామాల్లో గడప గడపకూ.. మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న స్పందనే నిదర్శనమన్నారు. స్థానికులు చందన నాగేశ్వర్కు డ్రెయిన్, రోడ్ల సమస్యలను వివరించారు. సమస్యలపై ఆయన స్పందిస్తూ ప్రాధాన్యత పరంగా నివేదికలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, బొమ్మూరు గ్రామ వైసిపి నాయకులు యనమల త్యాగరాజు, తోడేటి రాజ, ముద్దలా అను, సోమన శ్రీను, కెవి.సుబ్బారెడ్డి, మేడపాటి రామారెడ్డి, కాకులపటి కుమార్, తోడేటి రాహూల్, ఎ.శ్రీనివాస్, బి.సుధీర్ కుమార్, గులిమి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

కపిలేశ్వరపురం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎం ఎల్ సి తోట త్రిమూర్తులు అన్నారు. మండలంలోని అంగరలో గురువారం నిర్వహించిన 4వరోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు . ఇంటింటా పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు మేడిశెట్టి సత్యవేణి, జెడ్పిటిసి సభ్యుడు పుట్టపూడి వీరవెంకట సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు , పలు గ్రామాల ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'హితకారిణి' ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం హితకారిణి సమాజాన్ని స్థాపించి 116 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక వై. జంక్షన్ వద్ద గల ఆనంద గార్డెన్స్ నందు గల హితకారిణి సమాజం కార్యాలయం వద్ద చైర్మన్ కాశి మునికుమారి, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, కళాశాల కరస్పాండెంట్ కె.విజయలక్ష్మి, డైరెక్టర్స్ ఉల్లూరి రాజు, దూనబోయిన అరుణ కుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎస్కెఆర్ మహిళా ఎంబిఎ, డిఇడి కళాశాల సిబ్బంది, విద్యార్థినులతో కలిసి కందుకూరి విగ్రహానికి పూలమాలలు చేసి నివాళు లర్పించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ కోసం హితకారిణి సమాజం కార్యాలయం వద్ద గల ఆవరణలో కొబ్బరి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎస్కెఆర్ఎం బిఎ మహిళా కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ వి.విద్యా ప్రతిమ, ఎస్కెఆర్ డిఇడి మహిళా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ విజయ భాను, కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.


కందుకూరి విగ్రహానికి పూలమాలలు వేసిన దృశ్యం

వచ్చే నెల నుంచి వైఎస్ఆర్ భరోసా పింఛను పెంపు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

వైఎస్ఆర్ భరోసా పింఛను రూ. 2,500 నుంచి రూ.2,750 పెంచారని ప్రాజెక్ట్ డైరెక్టర్, డిఆర్డిఎ, వైఎస్ఆర్కెపి, ఎస్.సుభాషిణి అన్నారు. కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెంచిన పింఛన్ణు వచ్చే ఏడాది జనవరి అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయిం చిందన్నారు. మహిళా సంఘాలకు 2023లో ఆసరా (రుణమాఫీ)లో మూడవ విడత జమచేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్య తీసుకొవడం తో పాటు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కొల్లా బత్తుల సుజాత జెండర్ ప్రచారం కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేయించారు. అన్ని మండ లాల నుంచి మండల సమాఖ్య అధ్యక్షులు హాజరయ్యారు. స్త్రీనిధి రుణాలు, ఉన్నతి రుణాలు, బ్యాంక్ రుణాల ప్రగతిపై సమీక్ష చేశారు. డిపిఎంలు వై.జనార్ధనరావు, సంపత్ కుమార్, రాజబాబు, ఎపిఎమ్లు శ్యామసుందర్, త్రిమూర్తులు, ఎమ్. రత్నకుమారి, కోశాధికారి గొల్లు లక్ష్మి, ఎస్హెచ్జి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కాలువలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి -ఆత్రేయపురం

లొల్ల వంతెన ఆంజనేయ స్వామి గుడి దగ్గర ముక్తేశ్వరం బ్యాంక్ కెనాల్ వద్ద గురువారం ప్రమాదవశాత్తూ వ్యక్తి పడి మృతి చెందాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారు అందించిన వివరాలు ప్రకారం.. గ్రామానికి చెందిన రంకి రెడ్డి లక్ష్మీపతిరావు (46) గురువారం గుడికి వెళ్లేందుకు పక్కనే ఉన్న కాలువలో స్నానం చేసేందుకు దిగుతుండగా ప్రమాదవశాత్తూ కాలువలో పడి మునిగిపోయాడు. స్థానికులు చూసి హుటాహుటిన గాలింపు చర్యలు చేపట్టారు. అయితే అతను మునిగిపోయిన చోటే మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి మృతదేహానికి పంచనామ నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ ఐ శ్రీనివాస్ కేసు నమోదు తెలిపారు.

చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

నగరాన్ని చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని నగరపాలక సంస్థ కమిషనర్ కె.దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం ఆనం కళాకేంద్రంలో స్వచ్ఛ మహోత్సవం, స్వచ్ఛ సర్వేక్షణ-2023పై గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో దినేష్ కుమార్ మాట్లాడారు. నగరంలో ఏరోజు చెత్తను అదే రోజు క్లీన్ చేయక పోతే అక్కడ నుంచే బ్యాక్టీరియా విడుదలై రోగాలకు కారణం అవుతుందన్నారు. ప్రతి రోజు నగర పరిధిలో సేకరించే 160 టన్నుల చెత్తను కార్పొరేషన్ పరిధిలోనే డంప్ చేస్తున్నామన్నారు. ఈ చెత్త వాటర్లో స్ప్రెడ్ అయి తద్వారా దోమల ఉత్పత్తికి నిలయంగా మారి ప్రజారోగ్య భద్రతకు విఘాతం కలిగించే రోగాలు వచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు సాంకేతిక విధానంలో తడిచెత్త, పొడిచెత్తను వేరు వేరు చేయడం వల్ల రీసైక్లింగ్ ఎంతో సులభం అవుతుందని, తద్వారా కాలుష్యం ఏర్పడేందుకు అవకాశం ఉండదన్నారు. ఉత్తమ సేవలందించిన పారిశుధ్య కార్మికులు వి.రామకృష్ణ, ఎం.వెంకటరమణ, ఎం.వీరభద్రరావు, ఎస్.సతీష్ కుమార్, ఎస్.సుశీల, కె.రమణమ్మ, పి.ఈశ్వరి, ఎం.శ్యామలత, ఎం.పార్వతి, ఎస్.భవాని శంకర్, బి.మధుబాబులకు శుభమస్తు షోరూమ్ యాజమాన్యం దుస్తులను అందించి సన్మానించారు. కార్యక్రమంలో రుడా చైర్పర్సన్ ఎం.షర్మిళరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

విలసవిల్లి సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి కుటుంబానికి చెందిన సలాది రాజారామ్ ఇటీవల అకస్మికంగా మృతి చెందారు. రాజారామ్ సోదరులు సలాది లక్ష్మీ నారాయణ గిరి, ముత్యాలరావు కుటుంబ సభ్యులను గురువారం జెడ్పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, సర్పంచ్ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ పరామర్శించారు.

దాడి కేసులో వ్యక్తికి ఏడాది జైలు

ప్రజాశక్తి -రామచంద్రపురం

ఒక వ్యక్తిపై కత్తితో దాడిన చేసిన కేసులో రామచంద్రపురం పట్టణానికి చెందిన కేత నాగేందర్రావు అలియాస్ నాగేంద్రకు సంవత్సరం జైలు శిక్ష. రూ.ఐదువేలు జరిమానా విధిస్తూ గురువారం ఎజెఎఫ్సిఎం మెజిస్ట్రేట్ ఆశీర్వాదం పాల్ తీర్పునిచ్చారు. రామచంద్రపురం పట్టణ ఎస్ఐ డి.సురేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. 2021 సంవత్సరంలో జూన్ 4న పోలిశెట్టి శివాజీ అనే వ్యక్తి పై నాగేంద్ర కత్తితో దాడి చేసినట్లు బాధితుడు ఫిర్యాదు చేశారు ఈమేరకు కేసు నమోదు చేసి ఈ కేసులో నేరం రుజువు కావడంతో జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ వివరించారు.